భక్తిశ్రద్ధలతో నవరాత్రి ఉత్సవాలు

జిల్లావ్యాప్తంగా దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు కొనసాగుతున్నాయి. సోమవారం రెండోరోజు అమ్మవారు గాయత్రీ, బాల త్రిపుర సుందరిదేవీగా భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ప్రజలు అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు.

నేరేడుచర్ల విజయదుర్గ ఆలయంలో గాయత్రి దేవిగా దర్శనమిచ్చిన దుర్గామాత

హుజూర్‌నగర్‌లో గాయత్రీదేవిగా అమ్మవారు

పాలకవీడు : గుడుగుంట్లపాలెం గ్రామంలో అలంకరణలో దుర్గామాత

గరిడేపల్లిలో గాయత్రిదేవి అలంకరణలో అమ్మవారు

హరిహరులకు నిత్యారాధనలు

మఠంపల్లి, అక్టోబర్ 16 : మండలంలోని మట్టపల్లి లక్ష్మీనరసింహ స్వామి క్షేత్రంలో హరిహరులకు నిత్యారాధనలు అర్చకులు సోమవారం శాస్త్రోక్తంగా నిర్వహించారు. ముందుగా స్వామి, అమ్మవార్లకు పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించి పట్టు వస్త్రాలతో అలంకరించి కల్యాణతంతు జరిపించారు. అనంతరం ఆలయ పురవీధుల్లో గరుడ వాహన సేవ నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్త చెన్నూరి మట్టపల్లి రావు, విజయ్‌కుమార్, ఈఓ నవీన్, ఆలయ అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

కల్యాణ తంతు జరిపిస్తున్న అర్చకులు

పానుగోడులో క్రికెట్ పోటీలు ప్రారంభిస్తున్న సర్పంచ్ సరోజిని

పానుగోడులో జిల్లా స్థాయి క్రికెట్ పోటీలు ప్రారంభం

గరిడేపల్లి, అక్టోబర్ 16 : మండలంలోని పానుగోడు గ్రామ ఫ్రెండ్స్ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జిల్లా స్థాయి క్రికెట్ పోటీలను సర్పంచ్ జోగు సరోజినీపిచ్చిరెడ్డి సోమవారం ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ యువత క్రీడాస్ఫూర్తితో ఆడి పోటీలను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో జోగు అరవిందరెడ్డి, చామకూరి అంజి, రాంసైదులు, పిచ్చయ్య, రమేశ్, సామ్రాట్, వెంకన్న, సైదులు, శ్రీను, పకీరా, రఫీ, రవి, కార్తీక్‌బాబు, నిత్యానందం పాల్గొన్నారు.

నిరుపేద విద్యార్థి తల్లిదండ్రులకు ఆర్థిక సాయం చేస్తున్న వాసవీ, వనితా క్లబ్ సభ్యులు

వాసవీ క్లబ్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు

నేరేడుచర్ల, అక్టోబర్ 16 : స్థానిక వాసవీ, వనితా క్లబ్‌ల ఆధ్వర్యంలో సోమవారం ఒకేరోజు పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. దేవాలయ నిర్మాణానికి సాయం, సిమెంట్ బల్లాలు, మంచినీటి ట్యాంకు బహూకరణ, నిరుపేద విద్యార్థికి సాయం, మరో నిరుపేద మహిళకు బియ్యం పంపిణీ చేశారు. అనంతరం మండలంలోని దిర్శించర్ల గ్రామంలోని సాయిబాబా ఆలయంలో పాలరాతి విగ్రహ ప్రతిష్ఠలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో వాసవీ, వనితా క్లబ్ సభ్యులు రాచకొండ విజయలక్ష్మి, కందిబం వాసంతి, కొత్త లక్ష్మణ్, వీరవల్లి శ్రీలత, పోలిశెట్టి సంధ్య, ఈగ భాగ్యలక్ష్మి, అశోక్, అంజయ్య, గోపాలకృష్ణ, హరిబాబు, మధు, అశోక్, రాంప్రసాద్, లక్ష్మీనారాయణ, కళావతి పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

షాపు అమ్మబడును
ప్రకాశంబజార్‌లో బోయ్స్& మెన్స్‌వేర్ అతి తక్కువ ధరలో అమ్మబడును . గ్లాస్ ఫర్నిచర్, గ్లాస్‌కౌంటర్స్, 2ACలు,CC Cameras, పార్టీషన్,ఇన్వర్టర్, కలపు.నల్లగొండ.9247272429
.NLG-

మాగాని పొలం అమ్మబడును
నాయకన్ గూడెం చెర్వుకింద 5 ఎకరాల మాగాని అమ్మకానికి కలదు. హైవేకి 2వ బిట్టు Cont. No.9848773929, హైవే నుండి దారి కలదు.
NLG-310702

WANTED
★రామకృష్ణ గ్రూప్ Hyd, VJA శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు, బేబీ కేర్, ఇంటి/ వంటపని చేయుటకు వర్కర్స్ కావలెను. భో|| + వ|| + జీతం: 15-22 వేలు. ఏజెంట్లకు 5000/- కమీషన్. ఫోన్: 9281452833, 9281452844.
NT-320501-All

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం...
మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount
5% GST అదనం
పూర్తి వివరాలకు:
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం,
గ్రా: చర్లపల్లి, మం: నల్లగొండ.

నల్లగొండ : 9182777626	నల్లగొండ : 9182777635	దేవరకొండ : 9182777635
హాలియా : 9182777059	సూర్యాపేట : 9182777630	భువనగిరి : 9182777638
మిర్యాలగూడ : 9182777059	కోదాడ : 9182777196	పోచంపల్లి : 9182777638

నేరేడుచర్లలో సంబురాల్లో పాల్గొన్న బీఆర్ఎస్ శ్రేణులు

బీఆర్ఎస్ శ్రేణుల సంబురాలు

నేరేడుచర్ల, అక్టోబర్ 16 : ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డికి బీఫాం వచ్చిన పట్టణ, మండల పార్టీల నాయకులు ప్రధాన రహదారిపై బాణాసంచాలు కాల్చి సోమవారం సంబురాలు జరుపుకొన్నారు. అనంతరం మాట్లాడుతూ ఎమ్మెల్యేగా సైదిరెడ్డి రెండోసారి భారీ విజయం సాధించడం ఖాయమన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ, మండలాధ్యక్షులు కొణతం సత్యనారాయణరెడ్డి, సురేశ్‌బాబు, పట్టణ, మండల ప్రధాన కార్యదర్శులు, చిత్తలూరి సైదులు, యల్లబోయిన లింగయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీధర్, డీసీబీసీ డైరెక్టర్ దొండపాటి అప్పిరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ అనంతు శ్రీనివాస్, నాయకులు శ్రీను, యాదగిరి, ఆకుల జగతయ్య, పుష్ప, రాజేశ్, హుస్సేన్, వెంకన్న, లచ్చిరెడ్డి, శ్రీను, నర్సింహ పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి భూక్యా రవినాయక్

ఎమ్మెల్యే సైదిరెడ్డి గెలుపునకు కృషి చేయాలి

- **బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు అంజిరెడ్డి**

పాలకవీడు, అక్టోబర్ 16 : వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి గెలుపునకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కిష్టిపాటి అంజిరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి భూక్యా రవినాయక్ కోరారు. మండలంలోని మీగడంపహాడ్‌తండా గ్రామంలో సోమవారం నిర్వహించిన పార్టీ కార్యకర్తల బూత్ కమిటీ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే సైదిరెడ్డి నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధిని పార్టీ కార్యకర్తలు, నాయకులు ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని సూచించారు. బూత్ కమిటీలు క్రియాశీలకంగా పని చేయాలన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల ఉపాధ్యక్షుడు తాటికొండ వెంకట్‌రెడ్డి, నాయకులు మూడు గోపాల్, గ్రామ అధ్యక్షుడు హుస్సేన్, ఉపాధ్యక్షుడు సక్రు, బూత్ కమిటీ అధ్యక్షుడు శివాజీ, ఉప సర్పంచ్ రూపావత్ విజయాభద్రు, మూడు అంజి పాల్గొన్నారు.

గరిడేపల్లిలో సంబురాల్లో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు

తెలంగాణ భవితకు భరోసా బీఆర్ఎస్ మ్యానిఫెస్టో

- **బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గుగులోతు కృష్ణానాయక్**

గరిడేపల్లి, అక్టోబర్ 16 : బీఆర్ఎస్ మ్యానిఫెస్టో తెలంగాణ భవితకు భరోసా కల్పించేలా ఉందని పార్టీ మండలాధ్యక్షుడు గుగులోతు కృష్ణానాయక్ అన్నారు. బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను హర్షిస్తూ మండల కేంద్రంలో పార్టీ నాయకులు సోమవారం సంబురాలు జరుపుకొన్నారు. అనంతరం మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన మ్యానిఫెస్టో సబ్బండ వర్గాలకు మేలు చేసేదిగా ఉందన్నారు. గతంలో ఇచ్చిన హామీలతో పాటు ఇవ్వని వాటిని సైతం అమలు చేసిన సీఎం కేసీఆర్ ఈసారి మ్యానిఫెస్టోను ఖచ్చితంగా అమలు చేస్తారని ప్రజలు పూర్తిస్థాయిలో విశ్వసిస్తున్నారని తెలిపారు. నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి మరోసారి అత్యధిక మెజార్టీతో గెలుస్తారన్నారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ పెండెం శ్రీనివాస్‌గౌడ్, గుత్తికొండ వెంకటరమణారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ వీరంరెడ్డి శంభిరెడ్డి, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి వక్కవంతుల పార్థసారథి, అధికార ప్రతినిధి రాంసైదులు, బీసీ సెల్, ఎస్సీ సెల్, ఎస్టీ సెల్ అధ్యక్షులు గుండు గుర్వయ్య, కడప ఇసాక్, జయరాం నాయక్, నాయకులు ముచ్చుపోతుల కృష్ణ, మన్సూర్ అలీ, పలు గ్రామాలకు చెందిన ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.